ముగిసిన కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్

హైదరాబాద్, జనవరి 15,ప్రభాతవార్త:

హైదరాబాద్ ప్రపంచ స్థాయికి చేరేలా అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ మూడు రోజులుపాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని తెలంగాణ తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డా. వెన్నెల గద్దర్ అన్నారు. ఈమేరకు బుధవారం అంతర్జాతీయ కైట్స్ అండ్ స్వీట్స్ 2025 ఫెస్టివల్ ముగింపు కార్యక్రమంలో జాతీయ,అంతర్జాతీయ కైట్ ప్రేయర్స్‌లను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను టూరిజం కార్యదర్శి స్మిత సభర్వాల్, డిసిపి రష్మిపరిమళ, టూరిజం సంచాలకులు జెడ్‌కె హనుమంతు, భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ లతో కలసి అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని 13 రాష్ట్రలు అలాగే 19 దేశాల కైట్ ప్రేయర్స్ ఈ ఉత్సవంలో పాల్గొన్నారని, 1200 స్టాల్స్ ఏర్పాటు చేయడంతో 15 లక్షలకు పైగా ప్రజలు తిలకించినారని అన్నారు. దేశంలో తెలంగాణకు ఎంతో ప్రాధాన్యత ఉందని చేపట్టిన కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రపంచ పటంలో నిలుస్తుందని ఈ మూడు రోజుల కార్యక్రమం అన్ని శాఖల సహకారం, సమన్వ యంతో విజయవంతంగా నిర్వహించామని ఈసందర్భంగా వారి సేవలను కొనియాడారు. తదుపరి వివిధ నృత్యాలతోపాటు ప్రముఖ గాయని మంగ్లీ సత్యవతి పాడిన పాటలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో టూరిజంశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహేష్, మెడి కల్ శాఖ, జిహెచ్ఎంసి, పోలీస్, ఆర్ అండ్ బి శాఖ మెట్రో వాటర్ సప్లై శాఖ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

బైక్ ఢీకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

కుత్బుల్లాపూర్, జనవరి 15 ప్రభాతవార్త : డ్యూటీ ముగించుకుని ఇంటికి తిరిగివస్తున్న ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో తీవ్ర గాయాలకుగురై మృతి చెందిన సంఘటన ఐడిపిఎల్ రిజ్జిటవర్స్ టర్నింగ్ వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... గచ్చిబౌలీలోగల తాతా టెక్నాలజీస్‌లో పనిచేసే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మలివెల్లి దేవహర్ష(26) విధులను ముగించుకుని కుత్బుల్లాపూర్ గణేష్‌నగర్‌లోగల లక్ష్మిగణేష్ అపార్ట్‌మెంట్‌కు తిరిగి వస్తున్నాడు. ఇదేసమయంలో ఆజాగ్రత్తగా, అతివేగంగా వస్తున్న బైక్ అతడిని బలంగా ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలకుగురైన దేవహర్షను స్థానికులు 108 వాహనంలో సూరారంకాలనీలోని మల్లారెడ్డి హస్పిటల్‌కు తరలించగా అప్పటికే దేవహర్ష మృతిచెందినట్లు డాక్టర్లు ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేశ్ మాట్లాడుతూ ఇద్దరు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌లు లేకపోవడంతో ప్రమాదంలో ఒక సాఫ్ట్ వేర్ ఇంజనీరు నిండు ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలు దర్కించుకోవచ్చునని సూచించారు.

చైనా మాంజా తగిలి సాఫ్ట్‌వేర్ యువకుడికి తీవ్ర గాయాలు

ఉప్పల్, జనవరి 15 ప్రభాతవార్త : ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తలకు చైనా మాంజా తగిలి తీవ్ర గాయాలకు గురైన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం.. కషాయిగూడ, నాగార్జునకాలనీకి చెందిన దోకపల్లి నారాయణరెడ్డి కుమారుడు దోకపల్లి సంవర్ధన్‌రెడ్డి (29) యుఎస్ఎ కన్సలెంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. అయితే ఈనెల 15వ తేదిన ఉదయం కుషాయిగూడ నాగార్జునకాలనీనుంచి ఉప్పల్ డిఎస్ఎల్ మాల్‌కు వెళుతుండగా మార్గ మధ్యలో అతని మెడకు చైనా మాంజా తగిలి స్టేడియం మెట్రో స్టేషన్ సమీపంలో పడిపోయాడు. దీంతో అతనిని వెంటనే సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.అతడి పరిస్థితి నిలకడగా ఉందని, చికిత్స పొందుతున్నాడని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాచారం పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం...

కాలిబూడిదైన సురానా వైర్స్ పరిశ్రమ

నాచారం, జనవరి 15 ప్రభాతవార్త: నాచారం పారిశ్రామిక వాడలో బుధవారం సాయంత్రం భారి అగ్నిప్రమాదం జరిగింది. సురానా వైర్స్ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంతో విలువైన వస్తువులు కాలిబూడిదయ్యింది. దీంతో పోలీసులు, పరిశ్రమ సిబ్బంది ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో రెండు ఫైరింజన్లతో వారు ఘటనాస్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. కాని అప్పటికే ఎంతో విలువైన వస్తువులు కాలిపోయాయి. ఒక్కసారిగా మంటలు చెలరేకడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్మికులు ఎవరు లేకపోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

పతంగులు ఎగురవేస్తూ భవనంపై నుంచి పడి

బిజెపి నేత దుర్మరణం

సరూర్‌నగర్, జనవరి 15 ప్రభాతవార్త:

మహేష్‌యాదవ్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర నేత కొలన్ శంకర్‌రెడ్డి: ఇన్‌సెట్లో మహేష్ యాదవ్ (ఫైల్ ఫోటో)

సంక్రాంతి పండుగ రోజు గాలి పటాలు ఎగురవేస్తూ ఓ బిజెపి నాయకుడు భవనం పై నుండి కింద పడి తీవ్ర గాయాలకు గురై మృతి చెందాడు. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ 142 బూత్ అధ్యక్షుడైన సాయిరాంకాలనీ నివాసం కె.మహేష్‌యాదవ్ సంక్రాంతి రోజు మంగళవారం సాయంత్రం స్నేహితులతో కలిసి అదేకాలనీలో ఓ ఇంటిపై నుండి పతంగులను ఎగురవేస్తూ ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలుకాగా స్నేహితులు చికిత్స నిమిత్తం డిఆర్‌డిఓ అపోలో ఆసుప త్రికి తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. దీంతో జిల్లెలగూడలో విషాదఛాయలు అలముకున్నాయి. మహేష్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్‌విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, నాయకులు కోడూరు సోమేశ్వర్, తుమ్మల రమేష్ ముదిరాజ్, వి.గోపి, కాశీరాంయాదవ్ మృతుని నివాసానికివచ్చి నివాళులర్పించారు. బుధవారం సాయంత్రం మహేష్ యాదవ్ అంత్యక్రియలు జిల్లెలగూడ స్మశానవాటికలో జరిగాయి.

పల్లె నుంచి పట్నం బాట..
పండగకు ఊరెళ్లిన జనం..మళ్లీ తిరుగుప్రయాణం

హైదరాబాద్‌కు వచ్చే రహదారులన్నీ కిటకిట

హైదరాబాద్,జనవరి 15,ప్రభాతవార్త:

తెలుగువారి పెద్ద పండగ సంక్రాంతి ముగిసింది. మూడు రోజుల పండగను ఎంజాయ్ చేసేందుకు పల్లెబాటిన జనంతో తెలంగాణ రాజధాని హైదరాబాద్ బోసిపోయింది. అయితే బుధవారంతో సంక్రాంతి ముగియడంతో ప్రజలు తిరిగి నగరబాట పట్టారు. ఓవైపు ఆఫీసులు తెరుచుకోవడంతో ఉద్యోగులు సొంతూళ్ల నుంచి హైదరాబాద్ తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ -విజయవాడ జాతీయరహదారి రద్దీగా మారిపోయింది. ఈ మార్గంలో వేలాది వాహనాలు ప్రయాణిస్తుండటంతో కొన్నిచోట్ల ట్రాఫిక్ జామ్ అవుతోంది. సాధారణ రోజుల్లో విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వచ్చే వాహనాల రాకపోకలు బుధవారం నుంచే రెట్టింపు స్థాయిలో ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్ మార్గంలో తొమ్మిది టోల్ చెల్లింపు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఫాస్టాగ్ ఫాస్టాగ్ విధానం అమలులో ఉండటంతో వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. గురు,శుక్ర వారాల్లోనూ రద్దీ ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు హైవేపై రద్దీ కారణంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

మెడకోసి.. కాలుకు చిక్కి...

- చైనా మాంజా వద్దన్నా వినని సిటీ జనం
- గాలిపటాలను ఎగురవేసేందుకు అడ్డగోలు వాడకం
- ప్రధాన రహదారుల్లో వాహనదారులకు తిప్పలు
- పలుప్రాంతాల్లో మెడ, కాళ్లకు చుట్టుకుని తీవ్రగాయాలు

హైదరాబాబాద్, జనవరి 15,ప్రభాతవార్త:

చైనామాంజా ఎంత సులువుగా ఇతరుల పతంగులను తెంపేస్తుందో అంతే ఈజీగా మనుషుల మెడలు, చేతులకు గాయాలు చేస్తాయి. ఈ మాంజా కారణంగా మరణాలు సంభవించిన ఉదంతాలు ఎన్నో. సంక్రాంతి పండుగ అంటే గాలిపటాలు అని ఎంత సంబరపడిపోతారో వాటిని ఎగరవేయడానికి వినియోగించే మాంజా కారణంగా కుటుంబాల్లో విషాదాన్ని మిగుల్చుతోంది. కొంతమంది ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు తీవ్ర గాయాల పాలవుతున్నారు. ప్రభుత్వం నిషేధించినా, పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేసినా కొందరిలో మార్పు రావడం లేదు. దీంతో పండుగ వేళ పనుల మీద బయటకు రావాలంటే ప్రజలు వెనుకంజ వేసే పరిస్థితులు గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా నెలకొన్నాయి. ఎక్కడ పడితే అక్కడ పతంగులు ఎగరవేయడం వేగంగా వాహనంపై వెళ్తున్న క్రమంలో మెడకు, కాళ్లకు చుట్టుకుని గాయాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం లంగర్‌హౌస్ ట్రాఫిక్ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శివరాజ్ నారాయణగూడ పీఎస్ పరిధిలో చైనా మాంజా మెడకు చుట్టుకుని తీవ్ర గాయాల పాలయ్యారు. అతను తిలక్‌నగర్‌లోని ఇంటికి వెళ్తుండగా చైనీస్ మాంజా అతని మెడకు తగిలి తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు వెంటనేగమనించి అతనిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నారు. అలాగే ఉప్పల్‌లో మరో సంఘటన చోటు చేసు కుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన కుషాయిగూడకు చెందిన సాయివర్ధన్‌రెడ్డి బైక్‌పై ప్రయాణి స్తుండగా చైనామాంజా మెడకు తగలడంతో కింద పడడంతో గాయాలపాలయ్యాడు.ఇవేకాకుండా ప్రయాణంలో కాళ్లకు, ఇతర శరీర భాగా లకు చైనా మాంజా చుట్టుకుని ఇబ్బందుల పాలైన సంఘటనలు నగర వ్యాప్తంగా కోకొల్లలుగా చోటు చేసుకున్నాయి.

సన్నగా కంటికి కనిపించకుండా..

చైనా మాంజా కారణంగా పక్షులతోపాటు మనుషులు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో వాహనదారులు మృతి చెందిన ఘటనలు చాలా ఉన్నాయి. గాలి పటాలు ఎగురవేస్తున్న టైంలో విద్యుత్తు స్తంభాలకు, చెట్లకు, అక్కడక్కడా రహదారులకు అడ్డంగా చైనామాంజా చిక్కుకుంటోంది. సన్నగా ఉండే దారం కంటికి కనిపించకపోవడంతో అటువైపు ఎగురుతున్న పక్షులు చనిపోతున్నాయి. వాటి మనుగడకు పెను ముప్పుగా మారిన మాంజా వాడకాన్ని పక్షి ప్రేమికులు, పర్యావరణ వేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రహదారులకు అడ్డంగా చిక్కుకుంటున్న చైనా మాంజాలతో వేగంగా వెళుతున్న వాహనదారులు తీవ్రంగా గాయపడుతున్నారు.

సిపి హెచ్చరికలు...

చైనా మాంజాతో జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకుగాను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కీలక కామెంట్స్ చేశారు. చైనా మాంజా స్థానికంగా తయారు చేయటం వల్లే పెద్ద మొత్తంలో మార్కెట్లో లభిస్తుందని అన్నారు. ఈకామర్స్ వెబ్సైట్లలో ఆర్డర్ పెడితే ఇంటికే తీసుకొచ్చి ఇస్తున్నారని చెప్పారు. చైనా మంజాను విక్రయించటం, ఉపయోగించటం ప్రమాదకరమని, త్వరలో ఈ కామర్స్ గోదాములపై సోదాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నిర్వాహకులతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. చైనా మాంజా వినియోగాన్ని అరికట్టడంలో ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అప్పుడే మాంజా వినియోగం తగ్గుతుందని, పోలీసులకు ప్రజల సహకారం కూడా అవసరమన్నారు.

అమ్మినా కొన్నా జైలు శిక్షే..

చైనా మాంజాలతో పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించి రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2016లోనే వీటి అమ్మకాలను నిషేధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం చైనా మాంజాను కొనుగోలు చేసినా అమ్మినా నేరంగా పరిగణిస్తారు. దీనిని ఉల్లంఘించిన వారికి ఐదు సంవత్సరాలు, అంతకన్నా ఎక్కువ జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారు. పక్షులు, జంతువులకు హాని కలిగిస్తే వన్య ప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం 3 నుంచి ఏడుసంవత్సరాల జైలుశిక్ష, రూ.10,000 జరిమానా విధిస్తారు. అయితే చైనా మాంజా వల్ల కలిగే నష్టాలపై తల్లిదండ్రులు పిల్లలకు అర్థం అయ్యేలా వివరించాలి. చాలా సందర్భాల్లో పెద్ద వారే గాలి పటాలతో పాటు దారం కొనుగోలు చేస్తుంటారు. చాకులా కోసుకుపోయే లక్షణం ఉన్న చైనా మాంజా కొనుగోలు చేయకపోవడమే మంచిది. ఎవరైనా తెలియక వాడినా, వారికి మాంజా నష్టాలను వివరించాలి. ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

అపరిశుభ్రత హోటళ్లు.. అనారోగ్యాల పాలవుతున్న ప్రజలు

ప్రభాతవార్త, అబిడ్స్ ప్రతినిధి:

మున్సిపల్ ఉన్నతాధికారుల ఉదాసీనత...కింది స్థాయి ఫుడ్ అధికారుల అవినీతి వెరసి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు.ఆపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్న హోటళ్లు ప్రజల అనారోగ్యానికి కారణ భూతాలుగా మారుతున్నాయి. పాతనగ రం నడిబొడ్డున నగల చార్మినార్ పరిసర ప్రాంతా ల్లోని ఆయా హోటళ్లలో అపరిశుభ్రత వాతావరణం నెలకొని వాటిలో ఆహారాన్ని భుజించిన ప్రజలు అస్వస్థత పాలవడం జరుగుతొంది. గోషామహల్ నియోజకవర్గంలోని బేగంబజార్, సిద్దింబర్‌బజార్, గౌలిగూడ, అఫ్జల్‌గంజ్, చుడీబజార్, గోషామహల్, దారుసలాం, ఎక్‌మినార్, అబిడ్స్, హన్‌మాన్‌టేకిడి, దూల్‌పేట్, జీన్స్ ఛౌరాహి తదితర ప్రాంతాలలో ఉన్న హోటళ్లలో అపరిశుభ్రత తాండవిస్తోందన్నారు. కలుషిత

పట్టించుకోని అధికారులు

నీరు, అపరిశుభ్రత వాతావరణంలో తయారైన ఇరుకుగదుల్లో ఏర్పాటవుతున్న హోటళ్లకు అధికారులు ఏ విధంగా అనుమతులు మంజూరు చేస్తున్నారో అర్థం కావడం లేదు. మహా నగర పాలక సంస్థ ఫుడ్ అధికారులుసైతం మాముళ్లకు అలవాటు పడి అపరిశుభ్రత ఉన్న హోటళ్ల తనిఖీలను గాలికి వదిలేస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లను చూసి చూడనట్లుగా వదిలివేయడంతో అవి ప్రజలకు అనారోగ్యాన్ని చేకూర్చుతున్నాయి ముఖ్యంగా కలుషిత నీరు సమస్యాత్మకంగా తయారైంది. హోటల్ నిర్వాహకులు బయట నుండి బోరింగ్ నీటిని తీసుకొచ్చి హోటళ్లలో వినియోగి స్తున్నారు. ఇక ఆహార పదార్థాల పరిస్థితి అధ్వాన్నంగా ఉంటుంది. నాసిరకం నూనెలను వాడి కుళ్లిన కూరగాయలు, మాంసాలను వాడి ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారు. వీటిని భుజించిన ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్న మహానగర పాలక సంస్థ శాఖ ఉన్నతాధికారులు అపరిశుభ్రత నెలకొన్న హోటళ్ల విషయంలో తగిన దృష్టి సారించడం లేదు. దీంతో కిందిస్థాయి సిబ్బంది ఈ హోటళ్ల నుండి మాముళ్లు తీసుకుని ప్రజారోగ్యానికి గాలికి వదిలేస్తున్నారు.మహానగర పాలక సంస్థ ఉన్నతాధికారులు ఏదైనా పరిస్థితి విషమించి నప్పుడే కళ్లు తెరుస్తున్నారే తప్ప మిగతా సమయాల్లో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని పౌరులు వాపోతు న్నారు. ఉన్నతాధికారులు శాఖ ఇకనైనా స్పందించి అపరిశుభ్రత నెలకొన్న హోటళ్లపై కఠిన చర్యలు తీసుకుని ప్రజారోగ్యాన్ని కాపాడాలని

గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ ఏర్పాటుపై కాంగ్రెస్ నేతల గుర్రు

మెహిదీపట్నం, జనవరి 15, ప్రభాతవార్త :

- 30 ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తే ఇదేనా గౌరవం ?
- పాలకమండలి ఏర్పాటుపై మండి పడుతున్న కార్వాన్ కాంగ్రెస్ నేతలు
- నామినేటెడ్ పదవులకు మేము అర్హులం కాదా ?
- వ్యవసాయ మంత్రి తుమ్మల ఆదేశాలు బేఖాతర్

మార్కెట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న కార్వాన్ కాంగ్రెస్ నేతలు

గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో స్థానిక కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీలో తమకు అవకాశం కల్పించకుండా రంగారెడ్డి జిల్లాకు చెందిన వారికి అవకాశం ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. కార్వాన్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు పాలకమండలిలో అవకాశం ఇవ్వకపోవడంతో అధికార పార్టీపైనే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి శ్రీనివాస్, గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షుడు దుర్గప్రసాద్ మాట్లాడుతూ... గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో స్థానికులకు మాత్రమే అవకాశం కల్పించేలా 2015లో ప్రభుత్వం జీవో తీసు కొచ్చిందని గుర్తుచేశారు. ఆ జీవో ప్రకారం నగరంలోని ఆసిఫ్‌నగర్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, బహదూర్‌పుర, గోల్కొండ, షేక్‌పేట్, హిమాయత్ నగర్ మొత్తం 7 మండలాలకు చెందినవారికి అవకాశం కల్పించాలని ఉందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానికులకు అవకాశం కల్పించాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసినా వారి ఆదేశాలను బుట్ట దాఖలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వంమాత్రం అందుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఇతర పార్టీల నుంచి వచ్చినవారికే కాకుండా చైర్మన్, వైస్ చైర్మన్‌లతోపాటు 14 మంది సభ్యులలో ఇద్దరికీ మాత్రమే నగరంలోని నాంపల్లి నియోజకవర్గానికి చెందినవారికి డైరెక్టర్ పదవులు కట్టబెట్టారన్నారు. 14 మందిలో 12 మంది రంగారెడ్డి జిల్లాలోని ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారేనన్నారు. కమిటీలో మహిళలకు, ఎస్టిలకు స్థానికులకు చోటుదక్కకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్వాన్ నియోజకవర్గంలో 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న వారికి వ్యవసాయ మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించాలని కోరినా తమను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నామినేటెడ్ పదవులకు మేము అర్హులం కాదా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు పునరాలోచన చేసి పాలకమండలిలో స్థానిక కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని, లేనిపక్షంలో ఈ నెల 17న జరగనున్న పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవాన్ని అడ్డుకొని తమ సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పరమానందం, శోభారాణి, చంటిబాబు, ఆకుల చంద్రశేఖర్, మాధవి, జోడి బాయ్, శంకర్, సంతోష్ ఉన్నారు.

పండగ వేళ పుప్పాలగూడ శివారుల్లో జంట హత్యలు

నార్సింగి, జనవరి 15 ప్రభాతవార్త :

సంక్రాంతి పర్వదినం వేళ...హైదరాబాద్ మహానగరం శివారు పుప్పాలగూడ గుట్టల్లో జంట హత్యలు జరిగాయి. దీంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, మృతుల బంధువులు, విశ్వసనీయమైన సమాచారం ప్రకారం... ఛత్తీష్‌ఘర్ రాష్ట్రానికి చెందిన అంకిత్ సాకేత్(25), కొంత మంది స్నేహితులతో కలిసి బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి నానక్‌రాంగూడలో ఓ బడా కన్స్‌ట్రక్షన్ వద్ద సూపర్ వైజర్లుగా పని చేస్తున్నారు. సాకేత్‌కు మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చి వనస్థలిపురం చింతల్‌కుంట ప్రాంతానికి చెందిన బిందు(25)తో వివాహేతర సంబంధం ఏర్పడింది. బిందుకు భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సాకేత్‌తో అక్రమ సంబంధం కోసం భర్త, ముగ్గురు పిల్లలను వదిలేసి ఈ నెల 3వ తేదీన నానక్‌రాంగూడకు వచ్చింది. దీంతో ఆమె భర్త ఈ నెల నాలుగో తేదీన వనస్థలిపురం పోలీసుస్టేషన్‌లో భార్య కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేశాడు. బిందు, సాకేత్ ఇద్దరూ ఈ నెల 13వ తేదీ రాత్రి పుప్పాలగూడ శివారుల్లో వాడేసి వదిలిపెట్టిన స్టోన్ క్రషర్ వద్దకు ఏకాంతంగా గడిపేందుకు వచ్చారు. అదే రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సాకేత్‌ను కత్తులతో పొడిచి, తలపై బండరాయితో మోదీ హత్య చేశారు. అతడికి 60 మీటర్ల దూరంలో బిందు తలపై బండరాయితో మోదీ హత్య చేశారు. బిందు మృతదేహంపై

హంతకుల కోసం గాలిస్తున్న నాలుగు పోలీసు బృందాలు

ప్యాంటులేదు. 14వ తేదీన స్థానికులకు పురుషుడి శవం కనిపించింది. వెంటనే వారు 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. నార్సింగి పోలీసులు. ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి, ఏసీపీ రమణా గౌడ్, డిసిపి శ్రీనివాస్ సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. అతడి మృతదేహం పరిసర ప్రాంతాలలో ఆధారాల కోసం గాలిస్తున్న పోలీసులకు 60 మీటర్ల దూరంలో మహిళ మృతదేహం కనిపించింది.

క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌లతో హత్య జరిగిన ప్రాంతంలో ఆధారాలు సేకరించారు. ఇద్దరి మృత దేహాలను పోస్టుమార్టంనిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. చుట్టుపక్కల ఉన్న వాచ్‌మెన్‌లు, మృతుల ఫోన్‌కాల్స్, సీసీ పుటేజీల ఆధారంగా కేసు నమోదుచేసుకొని నార్సింగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హంతకులను పట్టుకునేందుకు నాలుగుగూపులు రంగంలోకి దిగినట్లు పోలీసులు తెలిపారు. హంతకులను త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

వివాహేతర సంబంధమే జంట హత్యలకు కారణం?

బిందు, సాకేత్ మధ్య ఉన్న అక్రమ సంబంధమే వీరి హత్యలకు కారణమని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. వనస్థలిపురంలోని బిందుకు నానక్‌రాంగూడలోని సాకేత్‌కు మధ్య పరిచయం సోషల్ మీడియా ద్వారా జరిగి ఉండవచ్చన్న అనుమానాలు కలుగుతున్నాయి. బిందు భర్తను, ముగ్గురు పిల్లలను వదిలేసి సాకేత్ వద్దకు పది రోజుల క్రితమే వచ్చి దారుణ హత్యకు గురైంది. అయితే బిందు సాకేత్‌తో పాటు మరో వ్యక్తితోనూ ప్రేమాయణం సాగిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయంపైనే మాట్లాడి, రాజీ కుదుర్చుకునేందుకు ఈ నెల 12వ తేదీ రాత్రి సాకేత్, బిందు, మరో నలుగురు వ్యక్తులు అక్కడికి వచ్చి, గొడవపడ్డట్లు పోలీసులకు తెలిసింది. ముందుగానే బిందు రెండో ప్రియుడు తన వెంట కత్తులు తీసుకొని వచ్చి, సంధి కుదరక పోవడంతో కత్తులతో సాకేత్‌పై దాడి చేసి, కిందపడగానే తలపై బండరాయితో మోది హత్య చేసినట్లు ఆనావాళ్లను బట్టి తెలుస్తోంది. అతడి మృతదేహానికి 60 మీటర్ల దూరంలో బిందు మృతదేహం ఉండడాన్ని చూస్తుంటే పారిపోయేందుకు యత్నించినట్లు తెలుస్తుంది. సాకేత్ హత్య విషయం బయటకు రాకుండా ఉండాలంటే బిందునూ హతమార్చాలనుకొని ఆమె తలపై బండరాళ్లను మోదీ హత్య చేసి ఉంటారన్న అనుమానాలు కలుగుతున్నాయి. త్వరలో పోలీసులు హంతకులను పట్టుకొని రిమాండ్‌కు తరలించనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

మొత్తంమీద వివాహేతర సంబంధం ఇరువురి ప్రాణాలను బలి తీసుకోగా, మరో ఐదు గురిని ఇబ్బందులలోకి నెట్టింది. పచ్చని కాపురం అక్రమ సంబంధాల కారణంగా కకావికలమైంది.

గోమాతను రాష్ట్రమాతగా ప్రకటించాలని సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలి

అష్టల్‌గంజ్, జనవరి 15 ప్రభాతవార్త : హిందువులు ఆరాధ్య దైవంగా పూజించే గోమాతను రాష్ట్రమాతగా ప్రకటించాలని భజరంగ్‌సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు నేతృత్వంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి అనుహ్యమైన స్పందన లభించింది. భజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు గోమాతను రాష్ట్ర ప్రకటించాలని తాము చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా సంతకాలు చేసేందుకు వచ్చారన్నారు. గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలన్నారు. తాము చేస్తున్న ఉద్యమాణికి స్వచ్ఛంగా సంతకాలు చేసి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సంజయ్‌కుమార్, రాఘవకుమార్, సురేందర్‌సురానా, గ్రేటర్ అధ్యక్షులు ఎం.మనోజ్, రామేశ్వర్‌మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి బోనాల శ్రీనివాస్‌గుప్త ఆమరణ నిరాహార దీక్ష

మద్దతు తెలిపిన ఉర్దూ రచయిత సయ్యద్ ముక్తదర్

అష్టల్‌గంజ్, జనవరి 15 ప్రభాతవార్త: తెలుగు విశ్వ విద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీ నుంచి చేపట్టనున్న ఆమరణ నిరాహారదీక్షకు అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుండటం పట్ల ప్రజాఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు బొనాల శ్రీనివాస్‌గుప్త సంతోషం వ్యక్తం చేశారు. ప్రముఖ ఉర్దూ రచయిత సయ్యద్ ముక్తదర్ గౌలిగూడలోని ప్రజాఏక్తా పార్టీ కేంద్ర కార్యాలయంలో బోనాల శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 26వ నుంచి చేపట్టనున్నట్లు ఆమరణ నిరాహారదీక్షకు మద్దతు తెలిపారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు దేశ చరిత్రతోపాటు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెలో అమరవీరుడిగా నిలిచిన మహోన్నత నాయకుడని అని ఆయన పేరు తొలగించడం అంటే ఆ మహానీయుని అవమానించిట్లేనని ఉర్దూ రచయిత సయ్యద్ ముక్తదర్ అభిప్రాయపడ్డారు. అసలు పొట్టి శ్రీరాములు పేరు ఎందుకు తొలగించారని ఆయన ప్రశ్నించారు. మేధావులు, కళాకారులు, కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వవిద్యార్థులు కూడా బోనాలశ్రీనివాస్ గుప్త చేపట్టే ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు.

పిల్లలు ఆటలు ఆడేలా చూడాలి

ద్రోణాచార్య అవార్డుగ్రహీత, కోచ్ రమేష్ నాగపురి

క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులతో జాతీయ అథ్లెట్ కోచ్ రమేష్ నాగపురి

నాచారం, జనవరి 15 ప్రభాతవార్త : విద్యార్థులకు విద్యపట్ల ఆసక్తి ఉందా క్రీడల పట్ల ఆసక్తి ఉందా గ్రహించి దానికి అనుగుణంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యను అందించాలని ద్రోణాచార్య అవార్డు గ్రహీత, జాతీయ అథ్లెట్ కోచ్ రమేష్ నాగపురి, భారత పారా ఒలంపిక్ అథ్లెట్ జీవంజి దీప్తి అన్నారు. నాచారంలోని దక్కన్ స్ప్రింగ్ గ్లోబల్ స్కూల్‌లో స్పోర్ట్స్ ఫెస్ట్ నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ద్రోణాచార్య అవార్డుగ్రహీత జాతీయ రమేష్ నాగపురి, భారత పారా ఒలంపిక్ అథ్లెట్ జీవంజి దీప్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ నాగపురి మాట్లాడుతూ పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలను క్రీడలకు ఇస్తున్న ప్రాముఖ్యతను కొనియాడారు. చిన్నతనం నుంచి పిల్లలను ఏదో ఒక ఆట ఆడే విధంగా చూడాలన్నారు. ఇక్కడ విద్యార్థులు మంచి ఫిట్‌గా ఉన్నారని, రానున్న కాలంలో విద్యార్థులను జాతీయస్థాయిలో ఆడించే ప్రయత్నం చేయాలని సూచించారు. దానికి నావంతు సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ చైర్మన్ నవనీతరావు మాట్లాడుతూ పాఠశాలలో ప్రారంభం నుండి విద్యతో పాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తూ అన్ని రకాల క్రీడలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

విద్యార్థులు సమాజాభివృద్ధికి పాటుపడాలి : ఎమ్మెల్యే

ప్రవేశ పరీక్ష పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెలే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 15 ప్రభాతవార్త: ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులు విద్యావంతులై విజేతలుగా నిలిచి సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి పాటుపడాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ తెలిపారు. బుధవారం మహేంద్రహిల్స్‌లోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శీలం సునీతతో కలిసి గురుకులాల్లో 5వ తరగతి నుంచి 9వ తరగతులలో చేరేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 2025 ప్రవేశపరీక్ష పోస్టర్ రిలీజ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ గ్రేటర్‌లోని వివిధ మురికివాడల్లో మారుమూల గ్రామాల్లో, పల్లెల్లో, దండాలలో నివాసం ఉంటున్న పేద విద్యార్థులు కార్పొరేట్ స్థాయి అందించాలన్న లక్ష్యంతో సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న బృహత్తర కారక్రమాన్ని విజయవంతం చేసుకోవాలన్నారు. దారిద్ర రేఖకు దిగువనున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలు గురుకుల పాఠశాలల్లో చేరేందుకు వచ్చే నెల 1వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గురుకుల విద్యా సంస్థల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అలగోని నర్సింహులు, సూపరింటెండెంట్ అహ్మద్, గురుకుల టీచర్లు ఇప్పల దివ్య, రంజిత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

డిఎన్ఎం కాలనీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే తలసాని

కంటోన్మెంట్, జనవరి 15 ప్రభాతవార్త: సనత్‌నగర్ నియోజకవర్గంలోని డిఎన్ఎం కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో డిఎన్ఎం కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీ ప్రతినిధులు ఆయన దృష్టి ్లకి తెచ్చారు. సంబంధిత అధి కారులు దృష్టి ్లకి తెచ్చి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నోమాన్, శంషీర్, ఇలియాస్, రసీద్‌ఖాన్, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్

క్రమశిక్షణతో నటునిగా రాణించవచ్చు

దర్శకుడు రేలంగి నరసింహారావు

బుల్లి తెర ప్రముఖ నటుడు కౌశిక్‌కు శోభన్‌బాబు స్మారక పురస్కారం అందించిన దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 15 ప్రభాతవార్త: క్రమశిక్షణ అంకితభావం దీక్షతో నటునిగానే కాక ఏరంగంలోనైనా రాణించవచ్చని ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు అన్నారు. బుధవారం త్యాగ రాయ గానసభ ప్రధానవేదికపై వంశీ ఇంటర్నేషనల్ (ఇండియా) నిర్వహణలో అలనాటి ప్రముఖ నటుడు శోభన్‌బాబు 89వ జన్మదినం సందర్భంలో బుల్లి తెర ప్రముఖ నటుడు కౌశిక్‌కు శోభన్‌బాబు స్మారక పుర స్కారం ప్రదానోత్సవ సభ వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అధ్యక్షతన జరి గింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రేలంగి నరసింహా రావు శోభన్‌బాబు, వంశీ గ్లోబల్‌అవార్డ్ పురస్కారం బహూకరించి మాట్లాడారు. బుల్లి తెర మెగాస్టార్ కౌశిక్ తాను తీసిన సినిమాలలో నటించారని గుర్తు చేశారు. తండ్రి నటుడు శంకర్ సోదరుడు నటుడు బాలాదిత్య ఇతర కుటుంబ సభ్యులు కౌశిక్ సన్మాన కార్యక్రమంలో పాల్గొనటం సమిష్టి కుటుంబ సౌందర్యానికి ప్రతీక అన్నారు. శోభన్ బాబు మర ణించి పదిహేను ఏళ్లపైబడినా ఇంకా ఆయనకు ఎంతో మంది అభిమానులున్నారని, రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయన జయంతిని ఘనంగా జరుపు కోవటం విశేషమన్నారు. వంశీ రామరాజు మాట్లా డుతూ వంశీ సంస్థను శోభన్‌బాబు ఏభైఏళ్ల పూర్వం ప్రారంభించారని గుర్తు చేసుకున్నారు. పురస్కార గ్రహీత కౌశిక్ మాట్లాడుతూ రెండుసార్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డు అందుకున్న తనకు శోభన్ బాబు వంశీ అవార్డు ను అందుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. నటులు శంకర్ బాలా దిత్య పాల్గొన్నారు.తొలుత వైఎస్ రామకృష్ణ, అమె రికా నివాసి వెంకట్, వీణ, లలిత, అఖిల, అనిత స్వర కల్యాణి తదితరులతో కలిసి పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. సుధామయి వ్యాఖ్యానం చేయగా సుంకర పల్లి శైలజ కార్యక్రమ నిర్వహణ చేశారు.

010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు కొక్కుల దేవేందర్

చిక్కడపల్లి, జనవరి 15 ప్రభాతవార్త: రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పని చేస్తున్న ఉద్యోగులు, పెన్షనర్లకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ప్రధాన కార్యదర్శిగా సోమ శివయ్యతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి కార్యాలయం లో బుధవారం వినతిపత్రాన్ని అందించారు. ఇటీవలే ఇదే అంశంపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్కను కలిసి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగిందని, ఆయన సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల, పెన్షనర్ల చిరకాల డిమాండ్ 010పద్దు ద్వారా జీతాలు, పెన్షన్స్ ట్రెజరి నుండి ప్రభుత్వం నుండి చెల్లించాలి. 310/311 పద్దు క్రింద సాలరీ గ్రాంట్ ప్రభుత్వత్వమే 1975 నుండి చెల్లించడానికి ట్రెజరీ నుండి జీతాలు, పెన్షన్స్ చెల్లించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వెంటనే పరిష్కరించాలని కోరారు.

కళ్యాణానంద పీఠం క్యాలెండర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, జనవరి 15 ప్రభాతవార్త: వేద జ్యోతిషశాస్త్రంలో గొప్ప ప్రాముఖ్యత పంచాంగానికి కలిగి ఉందని శ్రీవిద్యోపాసకులు, కళ్యాణానంద పీఠం అధినేత, ఆధ్యాత్మికవేత్త, ఆత్మబంధు డాక్టర్ పులిగద్ద హనుమంతరాయ శర్మ అన్నారు. కళ్యాణానంద పీఠం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బాగ్‌లింగంపల్లిలో పీఠం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా హనుమంతరాయశర్మ మాట్లాడుతూ రోజువారీ జీవితానికి మించి, ముఖ్యమైన సంఘటనలను ప్లాన్ చేయడానికి పంచాంగ్ ఎంతో అవసరం. వివాహాలు, హిందూ సంస్కృతిలో అత్యంత ముఖ్యమైన వేడుకలలో ఒకటి అని, వైవాహిక సామరస్యం మరియు శ్రేయస్సును నిర్ధా రించే శుభ ముహూర్తాన్ని లేదా శుభ సమయాన్ని కనుగొనడానికి పంచాంగం పై ఎక్కువగా ఆధారపడుతుందన్నారు. పంచాంగం అనేది సాంప్రదాయ హిందూ క్యాలెండర్, ఇది వేద జ్యోతిషశాస్త్రంలో గొప్ప ప్రాముఖ్యత కలిగి ఉందని అన్నారు. గత కొన్ని దశాబ్దాల కాలంగా తమ పీఠం నుంచి క్యాలెండర్‌ను విడుదల చేస్తూ వస్తున్నామన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

- సెంట్రల్ జోన్ ట్రాఫిక్ అదనపు డిసిపి శ్రీరామ్‌దాస్ తేజావత్

చిక్కడపల్లి, జనవరి 15 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధన లను పాటించాలని సెంట్రల్ జోన్ ట్రాఫిక్ అదనపు డీసీపీ శ్రీరామ్‌దాస్ తేజావత్ అన్నారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రతా మాసంలో భాగంగా చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో సెంట్రల్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ ఎర్ర, ఇన్‌స్పెక్టర్ వీరేశంతో కలిసి దోమల్‌గూడ, ఎవి కళాశాల జంక్షన్ నుంచి గగన్‌మహల్ రోడ్డువరకు 'రోప్' ఆపరేషన్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించడం, వీధి వ్యాపారు లకు 'రోప్'ఆపరేషన్ ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా పాద చారులకు కాలిబాట మార్గాలను చేయడం వంటి అంశాలపై అవగాహన కలి గించారు. అదేవిధంగా ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగించారు. జీబ్రా క్రాసింగ్ సిగ్నల్స్ పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్‌లను ఉపయోగించకూడదని, హెల్మెట్‌లను ధరించి వాహనాలను నడపాలని, సీటు బెల్టును విధిగా ధరించడంతో పాటు మత్తుపానీయాలను సేవించి వాహనాలను నడపరాదన్నారు.

'రోప్' ఆపరేషన్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ట్రాఫిక్ అదనపు డీసీపీ శ్రీరామ్‌దాస్ తేజావత్ తదితరులు

రంగనాథ్ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కొంతం దీపిక తదితరులు

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : కొంతం దీపిక

కంటోన్మెంట్, జనవరి 15 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక అన్నారు. బుధవారం డివిజన్‌లోని శివాజీనగర్ శ్రీరంగనాథ్‌స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆమె పాల్గొని పసుపు, కుంకుమను స్వీకరించారు.

నేత్రపర్వంగా సాగిన "గంగతెప్ప" ఊరేగింపు

"గంగతేప్ప" ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 15 ప్రభాతవార్త: బాకారం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి(మల్లన్న) దేవాలయంలో బుధవారం నిర్వహించిన 'గంగతెప్ప' ఊరే గింపునకు శ్రీస్వామి వివేకానందనగర్, శ్రీనల్లపోచమ్మ తల్లి దేవాలయం కమిటీ సభ్యులు ఎం.బి.కృష్ణ, జ్ఞానేశ్వర్, ఆనంద్‌రావు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు, బిజెపిఎం మహంకాళి జిల్లా అధ్యక్షులు మద్దూరి శివాజీ పాల్గొన్నారు. ముఖ్య అతిథులను, మల్లన్న దేవాలయం కమిటీ చైర్మెన్ నల్లవెల్లి అంజిరెడ్డి,ఊరేగింపు లో పాల్గొన్న ఒగ్గ పూజారులను శాలువాలతో సన్మానించి,మల్లన్న స్వామి పల్లకి సేవకు సాకలు పెట్టి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బస్తీ వాసులు నర్సింగ్ రావు చౌదరి,తిలక్, పద్మావతి,పూజా రేఖ మరియు నేతలు శ్రీనివాస్ గుప్త,మదన్మోహన్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పతంగులు మిఠాయిలు పండుగ ముగింపు సందర్భంగా సేవలు అందించిన సిబ్బందిని సత్కరిస్తున్న అధికారులు

గోదాఅమ్మవారి కరినోము ఉత్సవం

చిక్కడపల్లి, జనవరి 15 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాస వైకుంఠ ఏకాదశి ఉత్స వాల్లో భాగంగా బుధవారం 'కనుమ పండుగ' సందర్భంగా గోదాఅమ్మవారి కరినోము ఉత్స వం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నేత్రపర్వంగా సాగింది. ఆల యం వ్యవస్థాపక వంశీయులు జి.రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు జి.శ్రీనాథ్ గౌడ్, ఈవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో భాగంగా పాల్గొన్న భక్తులకు ఐదు రకాల పండ్లను తీర్థప్రసాదాలను అందించారు. కాగా మంగళవారం మకర సంక్రమణ పర్వదినోత్స వం సందర్భంగా ఉత్తరా యణ పుణ్యకాలం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో ఆలయం సూపరింటెండెంట్ ఆర్.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదు

-బిజెవైఎం మహంకాళి జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ

చిక్కడపల్లి, జనవరి 15 ప్రభాతవార్త: అన్నదానంలో మించిన దానం మరొకటి లేదని బిజెవైఎం మహంకాళి జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ అన్నారు.బుధవారం రామ్‌నగర్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు గడ్డం నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం నవీన్, గోకా మంగళ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని శివాజీ అన్నారు. అన్నిదానాలలోకెల్ల అన్నదానం ఎంతో గొప్పదన్నారు.

గాలిపటాలను అందచేస్తున్న కార్పొరేటర్

బేగంబజార్, జనవరి 15 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్క రించుకుని నగరంలోని పలు ప్రాంతాలలో తమ ముంగిళ్లను రంగురంగుల ముగ్గులను వేశారు. గోషామహల్ నియోజక వర్గంలోని బేగంబజార్, గౌలి గూడ, చుడిబజార్, పురానాపూల్, ఉస్మాన్‌గంజ్, కోఠి, ఇసామియాబజార్, దూల్‌పేట తదితర ప్రాంతాలలో గాలిపటాలను ఎగురవేశారు. నివాసాల ముందు మహిళలు, చిన్నారులు ముగ్గులను వేయడం కనిపించింది. అంతే కాకుండా తెల్లవారుజామునే బసవన్నలనుతీసుకుని సన్నాయిలు వాయించు కుంటూ రావడం కనిపించింది. వారికి మహిళలు బియ్య ం, పాత చీరెలను అందించారు. సంక్రాంతి అంటేనే పతంగుల పండుగల సంబరాలల్లో జాం బాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ పాల్గొన్ని గాలిపటాలను అందచేసి ఎగురవేశారు. దూల్‌పేట్, బేగంబజార్, ఫీల్‌ఖానా, గౌలిగూడ, హన్‌మాన్‌టేకిడి, సుల్తాన్‌బజార్ తదితర ప్రాంతాలలో పతంగులు దుకాణా లను ఏర్పాటు చేసుకుని విక్రయాలు చేశారు. మార్కెట్‌లలో వివిధ నమూనాలలో పతంగులను రూ. 50 నుంచి రూ. 150 వరకు విక్రయాలు చేశారు. చిన్నపెద్ద తేడా లేకుండా పతంగులు కొనుగొలు చేయడం కనిపించింది.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపాలు పండుగలు : ఎమ్మెల్యే

మలక్‌పేట, జనవరి 15, ప్రభాతవార్త: పండుగలు సాంస్కృతి, సంప్ర దాయాలకు ప్రతిరూపాలని మలక్ పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నాయకులు నాగరాజుగౌడ్, సుమంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కైట్ ఫెస్టివల్‌కు ఎమ్మెల్యే బలాల ముఖ్యఅతిథిగా హాజరై పతంగులను ఎగురవేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ ఉత్సవా లను శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ కలిసిమెలిసి, ఐకమత్యం తో,సోదర భావంతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సంక్షేమానికి కృషిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కపిల్, చెంచు రాజు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి బేగంబజార్ డివిజన్ అధ్యక్షుడిగా బండ క్రాంతికుమార్

బేగంబజార్, జనవరి 15 ప్రభాతవార్త: బిజెపి బేగంబజార్ డివిజన్ అధ్యక్షుడిగా బండ క్రాంతికుమార్ నియమితులయ్యారు. ఈమేరకు బేగం బజార్ డివిజన్ కార్యవర్గ సమావేశంలో సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా బండా క్రాంతి కుమార్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరికి సహకారంతో తనకు అప్పగించిన పదవి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామన్నారు. తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షు లుగా ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులకు పార్టీకి సేవలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మంత్రి జి.కిషన్‌రెడ్డి, శాసన సభ్యులుగా రాజాసింగ్, కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్, గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్, కార్యదర్శి రఘునందన్ యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

యువతకు పతంగుల పంపిణీ

నాచారం. జనవరి 15 ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో నాచారంలో పిల్లలు, యువకులకు సంక్రాంతిని పురస్కరించుకొని ఉచితంగా పతంగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్నగౌడ్, మంగోల్ శివ కుమార్, గద్ద యుగంధర్, దానం,చిలుక శంకర్, ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్,యాకన్న, నర్సింగ్ రావు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్ పర్యటనను విజయవంతం చేద్దాం

బిఆర్ఎస్ పార్టీ యువ నేత పట్నం అవినాష్ రెడ్డి

షాబాద్, జనవరి 15, ప్రభాతవార్త:కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన షాబాద్‌లో నిర్వహించే రైతు ధర్నాను విజయవంతం చేద్దామని బీఆర్ఎస్ పార్టీ యువనేత పట్నం అవినాష్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధ వారం షాబాద్ మండలంలోని మల్లారెడ్డిగూడ, గోపిగడ్డ, సీతారాంపూర్, పోతుగల్, తిర్మలాపూర్, ఎట్లఏర్రవల్లి, నాగర గూడ, బొబ్బిలిగామ, ఉబ్బగుంట, ముద్దెంగూడ, కొమరబండ, గొల్లూరు గూడ, కేశవగూడ, హైతాబాద్ తదితర గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంకోసం ప్రజలకు, రైతులకు అనేక హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు. ఈనెల 17న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో షాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించే రైతు ధర్నా కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రైతు ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు శేరిగూడెం వెంకటయ్య, నక్క శ్రీనివాస్‌గౌడ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు గణేష్ గౌడ్, పాండురంగారెడ్డి, నర్సింహారెడ్డి, రమేష్‌యాదవ్,సుదర్శన్, సుధాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కావలి మల్లేష్, చంద్రశేఖర్, లక్ష్మ య్య, గోపాల్ రెడ్డి, కృష్ణ గౌడ్, దర్శన్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చాంద్ పాషా, సయ్యద్ ఆయూబ్, పార్టీ నాయకులు నర్సింలుగౌడ్, శేఖర్‌గౌడ్, బాల్‌రాజ్, మునీర్, గోపాల్, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, సత్యనారాయణ, భూపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఒగ్గురాజు, మల్లయ్య, నర్సింలు, వెంకటయ్య, జంగయ్య, రాజు పాల్గొన్నారు.

కొడంగల్ కోర్టు పరిసరాల్లో పార్క్ ఏర్పాటు చేయాలి

కొడంగల్, జనవరి 15ప్రభాతవార్త

కొడంగల్ మున్సిఫ్‌కోర్టు పరిసరాల్లో పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బార్ అసోసియోషన్ అధ్యక్షులు వెంకటయ్య,సభ్యులు బస్వరాజ్,రమేష్,రవీందర్‌నాయక్ తదితరులు కోరారు.ఈ మేరకు వారు మంగళవారం పట్టణంలోని కడా కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టు పరిసరాల్లో పార్క్ ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని,ఇందుకుగాను కోర్టు పరిసరాల్లో పార్క్ ఏర్పాటు చేయాలని కడా ప్రత్యేకాధికారికి అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

రోగాన్ని నయం చేసే కళ సంగీతం సొంతం

ప్రముఖ సాహితీవేత్త, ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ వెంకట్ గరికపాటి

గాయనీమణి శాస్త్రికి 'మధుర గాన తేజో ద్వీమణి' బిరుదును ప్రదానం చేస్తున్న గరికపాటి

చిక్కడపల్లి, జనవరి 15 ప్రభాతవార్త: రాయిని కరిగించి, మనిషి రోగాన్ని సైతం నయం చేసే కళ సంగీతం సొంతమని, అంతటి విలువలు ఉన్న సంగీతాన్ని అదే స్థానంలో ఆలో చించే అతి కొద్దిమంది లెజండ్రి సింగర్లలో మణి శాస్త్రి ఒకరని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జన రల్ మేనేజర్ గరికపాటి వెంకట్ అన్నారు. బుధ వారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ అధినేత గోర్తి చంద్రశేఖర్, నాద విన

గోదారంగనాథుల కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అంగరంగ వైభవంగా గోదారంగనాథులతిరు కళ్యాణం

సైఫాబాద్, జనవరి 15 ప్రభాతవార్త: ధనుర్మాసం ముగింపు సందర్భంగా హిమాయత్‌నగర్‌లోని బాలాజీ భవన్, టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం గోదాదేవి రంగనాథులతిరు కళ్యాణ మహోత్సవం అంత్యంత వైభవంగా కన్నుల పండువగా అంగరంగ వైభవం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో వేదపండితులు, అర్చకులు మంత్రాల ఉచ్ఛరిస్తుండగా సన్నాయ మేళాలు, డప్పుల మోతలతో గోవింద నామస్మరణలతో కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణమహోత్సవంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం వారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని దర్శించుకున్నారు. భక్తులకు టిటిడి ఎఇఒ రమేష్, ఉద్యోగులు, సిబ్బంది శ్రీనివాస్‌ప్రభు, మణికొండ, లక్ష్మీపతి తదితరులు పాల్గొని సేవలు అందించారు. అర్చకులు భక్తులు తీర్థ ప్రసాదాల వితరణ గావించడం జరిగింది.

ఎల్‌బినగర్‌లో...

ఎల్.బి.నగర్, జనవరి 15 ప్రభాతవార్త: లోక కళ్యాణార్థం శ్రీలక్ష్మీ నారాయణ సేవా సమితి హైదరాబాద్ ఆధ్వర్యంలో గురుమాతా దివ్యా రమణ చక్రవర్తుల వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వేద మూర్తులైన బ్రాహ్మణులచే ధనుర్మాస(మార్గశిర) బహుళ త్రయోదశి శుభ సందర్భంగా శ్రీగోదా రంగనాథస్వామి వార్ల కళ్యాణం మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. దివ్యరమణ చక్రవర్తుల పర్యవేక్షణలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, హిమారెడ్డి దంపతులు, నల్గొండ ఇంటెలిజెన్స్ ఎస్పీ మధుసూదనరావు దంపతులు, శ్రీ లక్ష్మీ నారాయణ సేవాసమితి, దివ్య చక్ర చారిటబుల్ ట్రస్టు ధర్మకర్తలు, వెంకట రమణ చక్రవర్తుల, సహస్ర చందర్, చంద్రశేఖర్, శివానంద అగర్వాల్, యల్లండ కొండల్ రెడ్డి, నవీన, ఉప్పల శరత్, సౌమ్య తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహేష్‌కుమార్ గౌడ్, మధుయాష్కీగౌడ్‌లకు సన్మానం



మహేష్‌కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సామిడి గోపాల్‌రెడ్డి, చరణ్‌రెడ్డి

నరూర్‌నగర్, జనవరి 15 ప్రభాతవార్త: టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌ను, ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్‌ను మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సామిడి చరణ్‌రెడ్డి సన్మానించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వారిని కలిసి శాలువాలతో సన్మానించి బొకేలనిచ్చి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు వంశీ పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులుగా వీరకర్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి

నరూర్‌నగర్, జనవరి 15 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులుగా రామిడి వీరకర్ణారెడ్డి, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డిలు నియమితులయ్యారు. అల్మాస్‌గూడకు చెందిన వీరకర్ణారెడ్డిని బడంగ్‌పేట్ కార్పొరేషన్-1 పార్టీ అధ్యక్షునిగా, బడంగ్‌పేట్ పాత గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డిని బడంగ్‌పేట్ కార్పొరేషన్-2 పార్టీ అధ్యక్షునిగా జిల్లా పార్టీ నాయకత్వం నియమించింది. ఈ నేపథ్యంలో నాదర్‌గుల్‌లోని నియోజకవర్గ కేంద్ర పార్టీ కార్యాలయంలో ఉమ్మడి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షునిగా గత ఐదు సంవత్సరాలుగా పని చేసి పార్టీని బలోపేతం చేసిన చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి కార్పొరేషన్ బిజెపి నూతన అధ్యక్షులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని కార్పొరేషన్‌లో తిరుగులేని శక్తిగా తయారు చేయాలని ఆయన సూచించారు.

జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ప్రభాకర్, శివారెడ్డి

కాగా రంగారెడ్డి జిల్లా బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జోరల ప్రభాకర్, జి.శివారెడ్డిలు నియమితులయ్యారు. పార్టీ అధిష్టానవర్గం వారిని నియమిస్తూ ప్రకటన జారీ చేసింది. ఈ నేపథ్యంలో వారికి కూడా నియోజకవర్గ కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బడంగ్‌పేట్ నూతన అధ్యక్షులను సన్మానిస్తున్న చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి

ఘనంగా మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు

ఎల్.బి.నగర్, జనవరి 15 ప్రభాతవార్త:

ప్రపంచ లైన్స్ క్లబ్ చైర్మన్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ జయంతి వేడుకల సందర్భంగా చైతన్యపురి డివిజన్ న్యూమారుతినగర్ సీనియర్ సిటిజన్ భవనంలో లైన్స్‌క్లబ్ హెల్త్ క్యాంపస్ చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెల్విన్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్లకు బిపి, షుగర్లు ఉండి ఆసుపత్రికి వెళ్లకుండా ఇబ్బంది పడుతున్న సీనియర్ సిటిజన్స్‌కి ఎలక్ట్రానిక్ బిపి మానిటర్ విన్యు మిషన్ అందించామని వారు తెలిపారు. తద్వారా బీపీ, షుగర్ ఇంటి వద్దనే చెకప్ చేసుకోవడానికి ఈ మిషను ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా జై గణేష్ భక్తి సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్లాస్టిక్‌ను నివారిద్దాం, మట్టి వినాయకున్ని పూజిద్దాం అనే నినాదంతో రూపొందించిన క్యాలెండర్‌ను సీనియర్ సిటిజన్ సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జై గణేష్ భక్తి సమితి సలహాదారు ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఫౌండర్ చైర్మన్ జైన్‌చారి,సీనియర్ సిటిజన్స్ పెద్దలు రేపల్లె కనకయ్య, మల్లారెడ్డి, రంగారెడ్డి, ఎక్క రమేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విజయరంగ

ఆధ్యాత్మిక, సనాతన ధర్మంపై ప్రజల్లో చైతన్యం అవసరం

చిక్కడపల్లి, జనవరి 15 ప్రభాతవార్త:

చిన్ననాటి నుండి పిల్లల్లో ఆధ్యాత్మిక భావాలు, సనాతన ధర్మానికి సంబంధించిన విషయాలను నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని యక్షగాన కంఠీరవ, కూచిపూడి నాట్యాచార్యులు డాక్టర్ పసుమర్తి శేషుబాబు అన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో గ్లోబల్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సుమవనం బ్రాహ్మిన్ వెల్ఫేర్ అసోసియేషనన్ సంయుక్త ఆధ్వర్యంలో భారతీయ కూచిపూడి నృత్య ప్రదర్శన, శాస్త్రీయ సంగీత గాన కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత కళ్ళే గిరిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో జరిగింది. డాక్టర్ పసుమర్తి శేషుబాబు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు, గాయనీమణులు అద్భుతంగా శాస్త్రీయ సంగీత గానాన్ని వినిపించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. భారతీయ సంస్కృతిక



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పసుమర్తి శేషుబాబు, డాక్టర్ ఎస్.అనంతలక్ష్మి, గిరిప్రసాద్‌శర్మ

సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి మాట్లాడుతూ నేటికి కూడా సమాజంలో వివక్ష పోలేదని, ఇది మహిళల విషయంలో ఇంకా కనపడుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తిమార్గం అన్నింటికి శిరోధార్యమన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నాగసాయి తదితరులు పాల్గొనగా కార్యక్రమానికి వ్యాఖ్యాత్రిగా ఎన్.శ్రీవాణి వ్యవహరించారు. సంగీత కార్యక్రమానికి వయోలిన్‌పై ఫణిబాల, తబలపై వెంకటేశ్ వాద్యసహకారాన్ని అందించారు.

రామ మందిరం ఆలయ అభివృద్ధికి కృషి

కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, జనవరి 15 ప్రభాతవార్త : శ్రీ మహంకాళి, రామ మందిరం ఆలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం హబ్సిగూడ కాకతీయనగర్‌లోని శ్రీ మహంకాళి, రామ మందిరం ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయంలో భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. షెడ్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహంకాళి, రామ మందిరం ఆలయం కమిటి చైర్మన్ బాబురావు, ధర్మకర్తలు విఫిన్ అగర్వాల్, రమాకాంత్‌రెడ్డి, రఘు, అమరవాణి, ధర్మరాజు, రాఘవేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, బి.సుధాకర్‌రెడ్డి, పేట మురళీ ముదిరాజ్, కంది శ్రవణ్‌రెడ్డి, ధర్మనాయక్, శ్రీధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జావేద్, నర్సింగ్‌రావు, శంకర్, సాయి, శ్రవన్; వెంకటేష్, రాఘవేందర్, రామకృష్ణ, విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఉప్పల్, జనవరి 15 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్, రామంతాపూర్, చిలుకానగర్, హబ్సిగూడ తదితర ప్రాంతాల్లో పలువురు పార్టీల నేతలు, స్థానికులు పతంగులు ఎగురవేశారు. ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పతంగుల వేడుక నిర్వహించారు. తన చిన్ననాటి స్నేహితులతో కలిసి సంక్రాంతి పర్వదినం సందర్భంగా పతంగులతో వేడుకలు నిర్వహించారు. సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో...

చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉప్పల్ సాయిరాంనగర్‌కాలనీలో పతంగులు ఎగురవేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిపై పతంగులు ఎగురవేసి ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకున్నారు. సంక్రాంతి సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మి దేవాలయంలో గోదా కళ్యాణం

ఎల్.బి.నగర్, జనవరి 15 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ వాసవీ కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య గోదాదేవి కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్దవుత్తున తరలివచ్చారు.భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ఆర్‌టిఒ రవీందర్‌రెడ్డి

ఉప్పల్, జనవరి 15 ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో రోడ్డు మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉప్పల్ రవాణాశాఖ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో డిసిఎం వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డి, ఎంవిఐ ఉమా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంవిఐలు శ్రీనివాస్, కిరణ్‌కుమార్, రవాణా కార్యాలయం సిబ్బంది పాల్,అరుణ్, అభిలాష్, స్టీపెన్, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

చిక్కడపల్లి జనవరి 15 ప్రభాతవార్త:

బాగ్‌లింగంపల్లిలో ఓ గుర్తు తెలియని మృతదేహాన్ని బుధవారం చిక్కడపల్లి పోలీసులు కనుగొన్నారు. 55 సంవత్స రాల వయస్సు గల ఓ వ్యక్తి మృతదేహం బాగ్‌లింగంపల్లిలోని శ్రీసాయిరామ్ మోటార్ సర్వీస్ వద్ద పడి ఉన్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ మౌనిక సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని శవాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఇన్‌స్పెక్టర్ రాజూ నాయక్ పర్యవేక్షణలో ఎస్ఐ మౌనిక కేసును నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహించారు. ప్రస్తుతం మృతదేహం గాంధీ మార్చురీలో ఉందని, ఈ వ్యక్తి సమాచారం తెలిసినా 8712661246కు సమాచారం అందించవచ్చు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ట్రాఫిక్ సిఐ లక్ష్మీమాధవి

ఉప్పల్, జనవరి 15 ప్రభాతవార్త : ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మాడల్ బ్రెడ్ కంపెనీలో ఉద్యోగులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వాహనదారులకు సీటు బెల్టే ధరించడం, హెల్మెట్ ధరించడం, నిబంధనలు పాటించడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. భారీ వాహనదారులు, క్యాబ్ డ్రైవర్లు సీటు బెల్టే ధరించాలని, వాహనదారులు నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ నరేష్, ఎఎస్ఐ మాధవరావు, పలువురు కానిస్టేబుల్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో

ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం.

ఉప్పల్, జనవరి 15 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగిరెద్దులు, హరిదాసులు, జంగమ దేవరులు, బుడబుక్కలు, జంగమదేవరులు, ఎరుకులసాని, జానపద నృత్యాలు సందర్శకులను ఎంతో ఆకట్టుకున్నాయి. రమణి సిద్ధి ఆధ్వర్యంలో కిరణ్మయి బోనాలు, బాలాజీ శిష్య బృందం కొలువైతివారంగా, సాయి, దశావతారం, కులుకగా నడవరో తదితర అంశాలను కళాకారులు సమైక్య, దుర్గ, నారాయణి, సాయి, ప్రశంస, మైదిలి, శరణ్య, స్వప్న, శ్రీనిజ, ఆర్వీ, శాన్వి తదితరులు తమ ప్రదర్శనలతో మొప్పించారు. నాట్య గురువు సుధామాల ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను సత్కరించారు.

డా. సునీల్‌కు మాతృ వియోగం

తార్నాక, జనవరి 15 ప్రభాతవార్త: సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి అసిస్టెంట్ సూపరింటెండెంట్ డాక్టర్ కీర్తి సునీల్‌కుమార్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది.డా. సునిల్ మాతృమూర్తి కీర్తి అన్నమ్మ (93) రాత్రి కన్నుమూశారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో గాంధీలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కీర్తి అన్నమ్మ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసి పదవీ విరమణ పొందారు. ఆమె మరణ వార్తను తెలుసుకున్న పలువురు డాక్టర్లు, స్థానికులు లాలాపేట్‌లోని డాక్టర్ సునిల్ ఇంటికి చేరుకొని కీర్తి అన్నమ్మ భౌతిక కాయంవద్ద నివాళులర్పించారు. ఆమె మృతి పలువురు తీవ్ర సంతాపం తెలిపి డా.సునిల్ కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్-II (హౌసింగ్)
సీల్డ్ కొటేషన్‌లు ఆహ్వానిస్తూ ప్రకటన నం.07/EE-II(H)/GHMC/2024-25, తేదీ: 15.01.2025

క్ర.సం.1. పని యొక్క వరిధి: వివిధ 2BHK స్థానాల వద్ద కేబుల్ లేకుండా కొత్త Exista 800W ఇన్వెర్టర్ ఫిక్సింగ్ మరియు సరఫరా నిమిత్తం సీల్డ్ కొటేషన్‌ల ఆహ్వానం. కొటేషన్‌ల స్వీకరణకు ప్రారంభ/వివరి తేదీలు, సమయం: ప్రకటన యొక్క విడుదల: 16.01.2025 ఉ.10.30గం. కొటేషన్‌ల దాఖలుకు చివరి తేదీ: 18.01.2025 మ.3.00గం. సీల్డ్ కవర్ కొటేషన్‌లు తెరవబడు: 18.01.2025 మ.3.30గం. కార్యాలయం పేరు, చిరునామా, ఫోన్ నం. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్-2 కార్యాలయం (హౌసింగ్) GHMC, 1వ అంతస్తు, మునిసిపల్ బిల్డింగ్, వరిపూర కాంప్లెక్స్, సికింద్రాబాద్ 500003. ఏవైనా వివరణలకు సంప్రదించండి. వై.శంకర గణేష్, DY.EE(H), GHMC, సెల్ నం. 9701362882, ఇ-మెయిల్ ID: eehr2Jnnurm@gmail.com. తదుపరి వివరాలు http://www.ghmc.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (హౌసింగ్ 2), GHMC.
DIPR.NO. 9073-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 15.01.2025

CLASSIFIEDS

LOSS OF PASSPORT

★ I, RAVULA VIJAY KUMAR S/o. R.Prem Sagar R/o. Jana Priya, Gandhinagar, Hyd. While Travelling on 13-01-2025 From Musheerabad To Gandhinagar LOST MY PASSPORT Bearing No. U6729333. If Anyone Found Cont : 8247514471.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

ఉప్పల నివాసంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఎల్.బి.నగర్, జనవరి 15 ప్రభాతవార్త: టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాసంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో సరికొత్త కాంతి నింపాలని, అన్నివర్గాల ప్రజలు పాడిపంటలతో, సుఖసంతోషాలతో జీవించాలన్నారు. సంక్రాంతి పండుగ తెలుగువారికి పెద్దపండుగ, కుటుంబ అనుబంధాలకు మూలాధారం అన్నారు. పతంగుల్లా మీ ఆశలు ఆకాశమంత ఎత్తుకు చేరాలని, గొబ్బెమ్మల అందం మీఇంటి సంతోషాలను రెట్టింపు చేయాలని ఆకాంక్షించారు. సంక్రాంతి అంటే పాటలు, నృత్యాలు, పిండివంటలు, కుటుంబ సబ్యులతో గడిపే ఆనంద క్షణాలని అన్నారు. సంక్రాంతి పండుగ మీ జీవితంలో వెలుగులు నింపాలని, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఉప్పల స్వప్న పాల్గొన్నారు.

పండరి సేవలు చిరస్మరణీయం

కుత్బుల్లాపూర్, జనవరి 15 ప్రభాతవార్త : కాలనీ సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేసిన కృషీవలుడు కన్నేకంటి పండరి అని శ్రీసాయికాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు కె.మల్లేశ్ కొనియాడారు. బుధవారం కీ.శే.కన్నేకంటి పండరి సంతాపసమాదేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. చింతల్ డివిజన్ శ్రీసాయి కాలనీలో అభివృద్ధి పనులలో నిరంతరం శ్రమించిన మహనీయుడు పండరి అని కొనియాడారు. కనీస సౌకర్యాల కల్పనలో నిరంతరం శ్రమిస్తూనే కాలనీ సభ్యుల సాధకబాధ కాలలోనూ, సంతోశాలలోనూ తనదైన భాగం పంచుకునేవాడని అన్నారు. తన కుటుంబంకన్నా ఎక్కువగా కాలనీ ప్రజల క్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన గొప్పవ్యక్తి కన్నేకంటి పండరి అనిఆయన కొనియాడారు. తెలంగాణ ఉద్యమసాధనలో భారతీయ జనతాపార్టీ నాయకులు ఆలె నరేంద్రతో కలిసి పోరాడిన ఘనమైన చరిత్ర కన్నేకంటి పండరిదని కొనియాడారు. ధైర్యంలోనూ, ముందుచూపులోనూ తనదైన ముద్రవేసిన మహానూపుడని కొనియాడారు. సంతాపసభలో కన్నేకంటి లక్ష్మన్, కె.సురేశ్,కె. ప్రవీణ్, బేతిగోపాల్, చింతకుంట వెంకటేశ్వరావ్, రంగానగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు బండారు వరప్రసాద్‌గుప్తా, చంద్రనగర్ సంక్షేమసంఘ ప్రతినిధులు డేగల కృష్ణమూర్తి, దొప్పలపూడి సత్యనారాయణ వివిధకాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, అభిమానులు తరలివచ్చి నివాళులు అర్పించారు.

కొండన్న మృతి పట్ల వి.ఎస్.బోస్ సంతాపం

సైఫాబాద్, జనవరి 15 ప్రభాతవార్త: సిపిఐ నారాయణపేట జిల్లా పార్టీ కార్యదర్శి, ఎఐటియుసి నేత కొండన్న మృతి పట్ల ఎఐటియుసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన మరణం వామపక్ష ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, ఆనేక ఐక్య ఉద్యమా ల్లో నిర్వహించడంలో ప్రధాన పాత్రను పోషించారని పాత్ర పోషించారని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు బోస్ సానుభూతి తెలియజేశారు.

బిజెపి మీర్‌పేట్-1,2 అధ్యక్షులుగా బిక్షపతిచారి, ముఖేష్ ముదిరాజ్

నరూర్‌నగర్, జనవరి 15 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులుగా పసునూరి బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్‌లు నియమితులయ్యారు. కొన్ని సంవత్సరాలుగా కార్పొరేషన్‌లో బిజెపి అభివృద్ధికి కృషి చేస్తున్న 27వ డివిజన్ కార్పొరేటర్ బిక్షపతిచారిని మీర్‌పేట్-1 బిజెపి అధ్యక్షునిగా అదే విధంగా జిల్లెలగూడకు చెందిన యువ నాయకుడు ముఖేష్ ముదిరాజ్‌ను మీర్‌పేట్-2 అధ్యక్షునిగా పార్టీ జిల్లా నాయకత్వం నియమించింది. ఈ నేపథ్యంలో నూతన అధ్యక్షులుగా నియమితులైన చారి, ముదిరాజ్‌లు రంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, కొలన్ శంకర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా బిక్షపతిచారి మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కౌన్సిల్ సభ్యులూ కరుణానిధి, సోమేశ్వర్

బిజెపి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మీర్‌పేట్ కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ ముత్తంగి కరుణానిధి, పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లెలగూడ మాజీ వార్డు సభ్యుడు సోమూరు సోమేశ్వర్‌లు నియమితులయ్యారు.

19న రాజమండ్రిలో మాధ్వసమాఖ్య వధూవరుల పరిచయ వేదిక

హైదరాబాద్, జనవరి 15,ప్రభాతవార్త:

ఆంధ్ర మధ్వసమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ ఆదివారం రాజమండ్రిలో వధూవర పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ రాజమండ్రిలోని మల్లిగ సత్రంలో ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ వివాహ పరిచయ వేదికకు ప్రముఖ ఆడిటర్ అంగర లక్ష్మీనరసింహారావు అధ్యక్షత వహిస్తారని కానుగోవి వాసుదేవాచార్యులు వధూవరుల బుక్ లెట్ ను ఆవిష్కరిస్తారని తెలిపారు. కావున ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన మధ్వ వధూవరులు తమ తల్లిదండ్రులతో వచ్చి ఈ పరిచయ వేదిక కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R. DISTRICT.
AT : HAYATHNAGAR
O.S.NO. 28 OF 2025.

Between:
Syed Kareemuddin & others ..Plaintiffs

AND

The Tahsildar Hayathnagar Mandal & another ...Defendants

To,
All Concerned ...Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the Legal Heirs of the deceased Ameena Begum, who died Intestate on 27.04.2024 for legal status only. The above suit is posted to **07.02.2025.** you are hereby summoned to appear before the Hon'ble Court on **07.02.2025, at about 10.30 AM.** either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

(BY OR

కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

కాంగ్రెస్ పార్టీలోకీ ఆహ్వానిస్తున్న పార్టీ నాయకులు

నవాబుపేట జనవరి 15,ప్రభాతవార్త : అధికార పార్టీ కాంగ్రెస్ ఆయాం లో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై మండల పరిధిలోని ఎత్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు ముకుం ద్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ సామ వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కోటిగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రజలు హర్షిస్తున్నా రని చెప్పారు. ఈ నేపథ్యంలోనే పార్టీపట్ల ఆకర్షితులవుతున్నారని అన్నారు. స్థానిక ఎన్నికల నాటికీ అనేక మంది పార్టీలో చేరడానికీ ఆసక్తితో ఉన్నా రని వారు చెప్పారు. మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి నర్శింహారెడ్డి, హనుమంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

మండలాధ్యక్షుడిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రత్నం

నవాబుపేట జనవరి 15,ప్రభాతవార్త : ఇటీవల బీజేపీ మండల అధ్యక్షునిగా నియామకమైనా సీనియర్ నాయకుడు చంద్రకాంత్ తదితర నా యకులతో మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నంను మంగళవారం మార్య దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు. ప్రజల్లో మమేకమై వ్యవహరించానలని సూచించారు. పార్టీ ఆదేశాలను పాటించి మసులుకోవానలని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఐటీ సెల్ జాయింట్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా మోర్చా అధ్యక్షుడు గాలయ్య, బీజేవైఎం మండల అధ్య క్షుడు శ్రీహరిగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకు లు మహేందర్, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ లో జరిగే రైతు మహాధర్నాను విజయవంతం చేయండి..

శంకర్ పల్లి, జనవరి 15, ప్రభాతవార్త: షాబాద్ లో ఈ నెల 17న శుక్రవారం నిర్వహించ తలపెట్టిన రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు. శంకర్ పల్లిలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు మహా ధర్నాకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి, కార్తీక్ రెడ్డి, వస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు దోసాడ నరసింహారెడ్డి, ఎర్వగూడ శ్రీకాంత్, సీనియర్ నాయకులు మహీందర్ రెడ్డి, ఇంద్ర సేన రెడ్డి, అశోక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై శిక్ష

శంకర్‌పల్లి, జనవరి 15, ప్రభాతవార్త: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు ఎలా చేరవేయాలి అన్న విషయమై అధికారులకు అవగాహన కల్పించారు. శంకర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశం కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు స్కీములు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లపై వివిధ శాఖల అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. గ్రామాల్లో ఈ నెల 26 నుంచి జరగనున్న లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్, తహసిల్దార్ సురేందర్, వ్యవసాయ అధికారి చైతన్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు..

శంకర్ పల్లి, జనవరి 15, ప్రభాతవార్త:

తమ భూములను కబ్జా కోరల నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంతో 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ.. నిరుపేద గిరిజనులకు సంబంధించిన 80 ఎకరాల భూమిని కబ్జా చేసి గిరిజనులపై కేసులు నమోదు చేసి వేధింపులకు పాల్పడుతున్నారన్నా రు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళనను మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కబ్జాదారులపై అట్రాసిటీ కేసును నమోదు చేయాలని నినాదాలు చేశారు.

నేటి నుంచి రేషన్‌కార్డుల కోసం సర్వేలు షురూ..

గ్రామాల్లో, వార్డుల్లో పర్యటించ నున్న వెరిఫికేషన్ అధికారులు

శామీర్‌పేట, జనవరి 15, ప్రభాతవార్త కొత్త రేషన్‌కార్డులు ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించటంతో గ్రామాల్లో, వార్డుల్లో అధికారులు గురువారం నుంచి సర్వే చేయనున్నారు. శామీర్‌పేట మండలం, మూడుచింతలపల్లి మండలం, తూంకుంట మున్సిపాల్టీలోని గ్రామాల్లో, వార్డులలలో గ్రామ అధికారులు, వార్డు ఆఫీసర్లు, రెవెన్యూ విభాగం సంబంధిత అధికారులు వెరిఫికేషన్ అధికారులుగా పర్యటించి ధర ఖాస్తులు పరిశీలించనున్నారు. ప్రభుత్వం నుంచి పొందిన అర్హులను గుర్తించి వారి వివరాలు నమోదు చేసి వార్డుసభలు ఏర్పాటు చేసి అర్హుల జాబితాను ఆమోదించి తిరిగి ప్రభుత్వానికి అందజేయనున్నారు. సర్వే కోసం గ్రామాల్లో, వార్డుల్లో సంబంధిత అధికారులు, మున్సి పాల్టీల్లోనూ సంబంధిత అధికారులు వెరిఫికేషన్ అధికారులుగ పర్యటించి పరిశీలించి వివరాలు సేకరించనున్నారు.

పొన్నాల్‌లో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ వై.నాగేశ్వర్‌గౌడ్ గుండెపోటుతో మృతిచెందటంతో సందర్శించి ప్రగాఢ సంతావం తెలిపిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, పార్టీ అధ్యక్షుల దృశ్యం

గుండెపోటుతో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ మృతి

శామీర్‌పేట, జనవరి 15, ప్రభాతవార్త

మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాస్కి నాగేశ్వర్‌గౌడ్ (పొన్నాల్) గుండెపోటుతో మృతిచెందారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామానికి చెందిన నాగేశ్వ ర్‌గౌడ్‌కు అనారోగ్యంతో ఉండటంతో హాస్పిటల్‌కు తరలించారు. ఆయనకు గుండెపోటు రావటంతో ఆర్‌విఎం హాస్పిటల్‌లో మృతిచెందినట్లు బాధితులు పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఇటీవలనే మేడ్చల్ ఎఎంసి డైరక్టర్‌గా నియమితులైన వై.నాగేశ్వర్‌గౌడ్ మృతిచెందటంతో సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పలువురు చేరుకుని ప్రగాఢ సంతాపం తెలిపి బాధిత కుటుంబానికి సానుబూతిని తెలియజేశారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, డైరక్టర్ తుంకి బిక్షపతి, పలువురు డైరక్టర్లు, మేడ్చల్ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.బాల్‌రాజ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి బి.సత్యనారాయణగౌడ్, పలువురు ఆయా మండలాల, మున్సిపాల్టీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పలువురు నాగేశ్వర్‌గౌడ్ మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి బాధిత కుటుంబానికి సానుబూతిని తెలియజేశారు.

శ్రీవేంకటేశ్వరస్వామి జాతరలో తుంకి రమేశ్

శామీర్‌పేట, జనవరి 15, ప్రభాతవార్త మజీద్‌పూర్ సమీపంలోని శ్రీవేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాల సందర్భంగ శ్రీస్వామి వారి జాతరకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని దర్శించుకున్నారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ గ్రామ సమీపంలోని శ్రీవేంకటేశ్వరస్వామి జాతరకు వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు చేరుకుని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ జాతరలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్, మజీద్‌పూర్ గ్రామ మాజీ ఎంపిటిసి ఎస్.అశోక్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, గ్రామ మాజీ సర్పంచు ఎల మల్లేశ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, పలువురు నాయకులు నర్మద, వనజరెడ్డి, కె.వెంకటేశ, ఎ.అనిల్‌గౌడ్, పలువురు నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతరలో పాల్గొన్న మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్, పలువురు నాయకులు, భక్తుల దృశ్యం

క్రీడాకారులకు వితరణ కార్యక్రమం ఆనందకరం

కేశంపేట జనవరి 15 ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి, క్రీడాకారులకు, క్రీడ పోటీలను తిలకించేందుకు వచ్చిన క్రీడాకారులకు అన్న విస్తరణ కార్యక్ర మాన్ని మా వంతుగా నిర్వహిస్తున్నామని ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని సమాజంలో మంచి పను లు చేసే వారికి మా వంతు సేవా కార్యక్రమం చేయడానికి మేము ఎప్పుడు ముందుంటామని అన్నారు గ్రామానికి చెందిన యువ నాయకులు తాళ్ల శివశంకర్ గౌడ్, దేశ గౌని రాజ్ కుమార్ గౌడ్, ఎం కృష్ణ, కే శ్రీనివాస్, బుధవారం కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో నిర్వహించిన క్రీడా పోటీలు చివరి రోజు అయిన బుధవారం అన్న విస్తరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఇలాంటి మంచి పనులు చేసేందుకు ముందుకు వచ్చిన యువ నాయకులను గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

చుక్కాపూర్‌లో ముగిసిన క్రికెట్ పోటీలు

తలకొండపల్లి, జనవరి 15,ప్రభాతవార్త : సంక్రాంతి పర్వదినం సందర్భంగా గత ఐదు రోజులుగా నిర్వహించిన చుక్కాపూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ 03 పోటీలు విజయవంతంగా ముగిశాయి.మండలంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ ఏమిరెడ్డి పాండురంగారెడ్డి, గౌరీ జువెలర్స్ ఎండి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాకం వెంకట్ నర్సు,మాజీ ఎంపీటీసీ దాసరి యా దయ్య, ఏమిరెడ్డి శేఖర్ రెడ్డి, రిపోర్టర్స్ కే చంద్రకుమార్, మొఖం. వీరేశలిం గం ముఖ్య అతిథులుగా హాజరై విజయం సాధించిన జట్లకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమత సాధించిన మహేష్ టీంకు 20వేల నగదును పాండురంగారెడ్డి అందించారు. రెండో స్థానంలో నిలిచిన శేఖర్ యాదవ్ టీంకు మాకం.వెంకట్ నర్స్15 వేల నగదును అందించారు. అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎంపికైన క్రీడాకారులకు ఎస్ఎన్ కార్ డెక్కర్ వెంకటేశ్వర్ రెడ్డి ఏర్పాటు చేసిన అమోంట్ను క్రీడాకారులకు అందజేశారు. ప్రతిరోజు నిర్వహించిన పోటీలలో విజయం సాధించిన జట్లకు మ్యాన్ ఆఫ్ మ్యాచ్ కింద షీల్డ్ లు ఆర్.ఎస్.పి ప్రవీణ్ కుమార్ టీం, విజయం సాధించిన ప్రథమ ద్వితీయ జట్లకు షీల్డు దుర్గాపురం రమేష్ సమకూర్చారు. కార్యక్రమంలో కాలూరి నరసింహా, ఏమిరెడ్డి శేఖర్ రెడ్డి, క్రికెట్ ఆర్గనైజర్స్ ఎండి తాహీర్, శేఖర్ కుమార్ యాదవ్, కాడిగే శశి ,నరేష్, కొప్పు మల్లేష్, బత్తుల మహేష్, సాయి పండు, క్రీడాకారులు షాను, శ్రీకాంత్, శ్రీను, లక్ష్మణ్, రాకేష్, మల్లేష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

కొందరు జనవరి 15 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, అప్పుడు సమాజం శాంతియుతంగా ఉంటుందని, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం అయన మం డల పరిధిలోని వెంకిర్యాల గ్రామ శివారులో గల సంజీవపురం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆయన కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి శాలువాలతో సన్మానించారు. దేవాలయ తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజమోని రాఘవేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు లంకాల రామకృ ష్ణారెడ్డి, కమిటీ సభ్యులు యాదమ్మ, ఊషన్న, రవీందర్, రామచందర్, దాసరి నర్సింలు తోపాటు వివిధ గ్రామాల నాయకులు శివారెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాసయ్య గౌడ్, గోవిందు, లింగమయ్య గౌడ్, కరుణాకర్ రెడ్డి, ధీమా మల్లేష్, కందుకముల రామయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా గోదాదేవి అమ్మవారి స్నపన తిరుమంజనం

గోవింద నామస్మరణలతో మారుమ్రోగిన శ్రీవారి ఆలయం

గోదాదేవి అమ్మవారి స్నపన తిరుమంజనం పూజలు నిర్వహిస్తున్న టిటిడి అర్చకులు

కొడంగల్,జనవరి 15ప్రభాతవార్త పేదల పెన్నిధిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న శ్రీమహాలక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో గోదాదేవి (ఆండాళ్ అమ్మవారి) స్నపన తిరుమంజనం కార్యక్రమం బుధవారం కన్నుల పండువగా కొనసాగింది.సంక్రాంతి కనుమ పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు బాలాజీ, వెంకటరమణల అధ్వర్యంలో గోదాదేవి అమ్మవారికి విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారిని బాలాజీమాడ వీధుల్లో ఊరేగించారు.అనంతరం ఆలయంలో అమ్మవారికి పాలు,పెరుగు, పసుపు,చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం తదితర పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు చీర,రవికలతో అమ్మవారికి చాటవైనాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు.కాగ ఆలయంలో గతనెల 16 నుంచి ప్రారంభమైన ధనుర్మాస పూజలు సోమవారంతో ముగిశాయి.గోదాదేవి స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామస్వామి,ధరూరీ శ్రీనివాసాచార్యులు,పురోహితులు కిట్టుస్వామి,ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్,వెంకట్‌రత్నం,ప్రశాంత్‌లతో పాటు పట్టణ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి వేడుకలు

ఆమనగల్లు, జనవరి16, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ పర్వదిన వేడుకలను మండల ప్రజలు కుటుంబసభ్యులతో కలిసి ఆనందోత్స వాలతో జరుపుకున్నారు. సంస్కృతి సంప్రదాయం ఉట్టిపడేలా ప్రజలు ఆచారాలను కొనసాగించి భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం సంక్రాంతి పండుగ సంధర్భంగా మహిళలు ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. ముగ్గిళ్ళలో గొబ్బెలు పెట్టి పూజలు చేశారు. యువతీ యువకులు పెద్దలు, చిన్నారులు వయోభేదం లేకుండా గాలిపటాలు ఎగురవేసి కోలాహలం చేశారు. సంప్రదాయ స్నానమాచరించి నూతన దుస్తులు ధరించి ఆనందంగా గడిపారు. పిండి వంటలు, స్వీట్లు చేసుకుని పండుగ ప్రాముఖ్యతను చాటారు. ఇతర ప్రాంతాల నుండి సొంత ఉర్లకు వచ్చిన వారితో గ్రామాలలో సందడి సందడిగా నెలకొన్నది. అన్ని గ్రామాలు పండగ శోభను సంతరించుకున్నాయి. పండగ సెలవుల నేపథ్యంలో పలు గ్రామాల్లో యువకులు క్రీడల పోటీలు ఏర్పాటు చేసి మరింత సందడి చేశారు.
పలు గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళల నుండి విశేష స్పందన రాగా, గెలుపొందిన వారికి బహుమతులు సైతం అందజేశారు.

ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులుగా మహిపాల్‌రెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 15, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ భారతీయ జనతాపార్టీ అధ్యక్షులుగా కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఎన్నిక అయ్యారు. ఈమేరకు మేడ్చల్ జిల్లా పార్టీ ఎన్నికల రిటర్నిం గ్ అధికారి ఎం.మురళీధర్‌గౌడ్ ఆయన ఎన్నిక నియామక పత్రం జారీ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చందుపట్లగూడకు చెందిన మహిపాల్‌రెడ్డి బిజెపి పటిష్టత కోసం కృషి చేస్తుండటంతో ఆయనకు మున్సిపల్ పార్టీ బాద్యతలను అప ్పగించారు. గతంలో ఆయన ఎన్ఎఫ్‌సీనగర్ ఉపసర్పంచ్‌గా 2008 నుంచి 2013 వరకు ప్రజలకు సేవలు అందించారు. గత సంవత్సరం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిమ్ సర్టిఫికేషన్ సభ్యులుగా పని చేశారు. 1994 నుంచి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, గురుకుల్‌లో ఎబివిపి నాయకునిగా పనిచేస్తూ మండల, జిల్లా స్థాయిలో వివిధ పదవులను చేపట్టి పార్టీ అభివృద్ధికి పాటుబడ్డారు. ఘట్‌కేసర్ ఉమ్మడి మండల బిజెపి ఉపాధ్యక్షులుగా, అధ్యక్షులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శిగా, ఉమ్మడి ఘట్‌కేసర్ మండల బిజెపి ప్రధానకార్యదర్శిగా, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శిగా పార్టీకి సేవలందించారు. రాష్ట్ర, జిల్లా నాయకులు చర్చించి ఏకాభిప్రాయంతో మున్సిపల్ అధ్యక్షులుగా ఆయనను నియమించారు. కేంద్రమంత్రి-బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ది మోహన్‌రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డిల సహకారంతో తనకు అధిష్టానం తనపై విశ్వాసంతో పదవి కల్పించిందని ఆయన తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మోర్చలతో సమన్వయ ంతో పనిచేస్తూ మున్సిపాలిటీలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని మహిపాల్‌రెడ్డి తెలిపారు.

గ్రామాలలో క్రికెట్ పండగ

యాచారం జనవరి 15 ప్రభాతవార్త.... ప్రపంచ దేశాలు ఇష్టపడే ఆటంటే క్రికెట్ అని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో పండగ సెలవుల సందర్భంగా పట్టణాల నుండి గ్రామాలకు వచ్చిన వారందరూ ముఖ్యంగా యువత లో క్రికెట్ టోర్నమెం ట్లో పాల్గొని నిమగ్నమైపోతారు. యాచారం మండల పరిధిలోని సుమారు అన్ని గ్రామ పంచాయతీలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేస్తున్నారు.15 రోజులుగా ఆయా గ్రామాలలో యువత క్రికెట్ కు అనువైన విశాలమైన ప్రదేశాన్ని వెతికి శుద్ధిచేసి క్రికెట్ గ్రౌండ్ ను ఏర్పాటు చేసుకుంటున్నారు. తిండి తిప్పలు మాని క్రికెట్ కై అహర్నిశలు కృషి చేస్తున్నారు. శీతాకాలం చక్కటి వాతావరణం ఎండ ఉండకపోవడం మంచి వాతావరణం లో క్రికెట్ ఆడుతూ వీక్షించే వారి సంఖ్య కూడా విపరీతంగా ఉంటుంది. యువతలో క్రికెట్ ఆడడం వీక్షించడంలో ఉన్న ఆనందం మరేందులో లేదని అంటున్నారు. రాను రాను సంక్రాంతి పండుగను క్రికెట్ పండగ జరుపుకునే పరిస్థితి నెలకొందని క్రికెట్ ప్రియులు అంటున్నారు. ఫోటో2 నంది వనపర్తి లో క్రికెట్ లో పాల్గొన్న వారికి శీతల పానీయాలు అందజేస్తున్న దృశ్యం

వాలీబాల్ టోర్ని విజేతలకు బహుమతుల ప్రదానం

కృష్ణారెడ్డి చేతుల మీదుగా కప్ అందుకుంటున్న విజేతలు

నవాబుపేట జనవరి 15,ప్రభాతవార్త : సక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని లింగంపల్లిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించిన వాలీబాల్ టవర్నమెంట్‌లో అదే గ్రామానికి చెందిన మాదిగ సంఘం క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామానికీ చెందినా ఆర్మీ అధికారి కృష్ణరెడ్డి చేతుల మీదుగా కప్‌ను అందుకున్నారు. ఈ పందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అందరు సమీష్టిగా భిన్నత్వంలో ఏకత్వంలా జీవించడానికీ ఈలాంటి క్రీడలు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగించాలని వారు కోరారు.

కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు వేస్తున్నా క్యూరింగ్ మాత్రం చేయడం లేదు

బూడిదలో పోసిన పన్నీరుగా మారుతున్న ప్రజాధనం

శంషాబాద్. జనవరి 15. ప్రభాతవార్త కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి అప్పటికి వాటిని క్యూరింగ్ చేయకపోవడంతో ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరులా మారుతుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపాయల కాంట్రాక్టులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పనులను చేసి చేతులు దులుపుకొని వెళ్లిపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శంషాబాద్ షాబాద్ రహదారి విస్తరణలో భాగంగా రామంజపురం గ్రామపంచాయతీ పరిధిలోని కవేలిగూడ చౌరస్తాలో కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లను నిర్మిస్తున్నారు. గతంలో కవేలి కూడా చౌరస్తాలో వర్షం పడితే వాహనాలు తిరగలేని పరిస్థితి ఏర్పడుతూ ఉండేది. మోకాల్లోతు నీరు నిలబడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైదరాబాద్ శంషాబాద్ హైతాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ రోడ్డు పనులు చురుకుగా సాగుతున్నాయి. కాగా కవేలిగూడ చౌరస్తాలో షాబాద్ నుండి శంషాబాద్ వెళ్లే మార్గంలో సిసి రోడ్డు నిర్మాణం చేశారు. ఈ రోడ్డు నిర్మాణం చేసి వారం రోజులు గడుస్తున్నప్పటికీ క్యూరింగ్ మాత్రం చేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డును క్యూరింగ్ చేయకుంటే వాటి నాణ్యత తగ్గి రోడ్డు పూర్తిగా పాడయ్యే ప్రమాదం ఉన్నదని మల్కారం. కావేలిగూడ. వెంకటాపురం గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సంబంధిత అధికా రులు వెంటనే చొరవ తీసుకొని రోడ్డును క్యూరింగ్ చేసే విధంగా ఆదేశించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో స్థానికంగా తాము ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

యువత క్రీడల్లో రాణించాలి: సిఐ శ్రీధర్ భూపాల్

చేవెళ్ళ, జనవరి 15, ప్రభాతవార్త యువత చెడు మార్గాల వైపు నడువకుండా క్రీడల్లో రాణించాలని చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్ సూచించారు.కర్నె శ్రీశైలం జ్ఞా పకార్థం బుదవారం చేవెళ్ల మండలం ఉరెళ్లలో మండల వైస్ ఎంపిపి శివప్రసాద్ ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను జ్యోతి వెలిగించి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్ మాట్లాడుతూ క్రీడా పోటీలు శారీర దారుడ్యానికి దోహదం చేయడంతో పాటు స్నేహ సంబందాలు మెరుగుపడుతాయన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువకులం దరూ క్రీడా రంగాలపై అసక్తిని చూపాలన్నారు. క్రీడలపై యువకులను చైతన్య వంతం చేసి వారు క్రీడల్లో పాల్గోనేందుకు తమ వంతు సాయం చేయాలన్నారు. క్రీడల ప్రయోజనాలపై యువకులకు అవగాహన ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా సమాజంలో ప్రత్యేక గుర్పింపు పోందే